1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | జూన్ 22. 2024 | www.navatelangana.com

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : మండలంలో తిర్మలపూర్ గ్రామనికి చెందిన బీమమ్మ(85) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్ర మంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, చుక్క రామచంద్రయ్య, రైతు సంఘం కోఆర్డినేటర్ చుక్క మల్లయ్య, మాజీ వార్డు మెంబర్ శ్రీను, మాజీ చైర్మన్ ఇస్తారయ్య,చుక్క నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి,పోలేపల్లినర్సింలు,మహమ్మద్, కొల్లారు మల్లయ్య, రమేష్, కృష్ణ బీఆర్ఎస్ నాయకులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలు ఉండకుండా చూసుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల



కరెంటు కోతలు ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. జడ్చర్ల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖకుసంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వినియోగదారుల సమస్యల గురించి తెలుసుకొని విద్యుత్ అధికారులకు వివరించారు. కరెంటు కోతలు ఉండకుండా చూసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు.

ఘనంగా ఆచార్య జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ -జడ్చర్ల



ఆచార్య జయశంకర్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల ఆవరణలో జయ శంకర్ విగ్రహానికి బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన ఏకైక లక్ష్యంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి,మలి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని, తన రచనల ద్వారా కూడా ఉద్యమాన్ని రగిలించారన్నారు. తెలంగాణ ప్రజానీకంలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. 1952 లో జరిగిన ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ఉద్యమంలోనూ, నాన్ ముల్కి ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని తెలంగాణ సాధన కోసం అంకితం చేసిన మహనీయుడని, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో బీసీసేన మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, ఉమ్మడి జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ భీమ్ రాజ్ మండల కార్యదర్శి సురభి రఘు,గోపాల్, శివశంకర్,నరేందర్, రాము,రాజు పాల్గొన్నారు.

24న కలెక్టరేట్ ముందు ధర్నా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ అనుబంధ సంఘ సంఘ మైన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడినారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి మేజర్ గ్రామపంచాయతీలో 3 నుంచి 4 నెలలుగా, చిన్న పంచాయతీలు కొత్తగా ఏర్పాటు అయిన తండాలను గ్రామపంచాయతీ చేసిన వాటిల్లో 6 నెలల నుంచి సంవత్సరం పాటు జీతాలు పెండింగ్లో ఉన్నాయని ,వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీతాల కోసం 24వ తేదీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా జీపీ కార్మికులు పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రౌండ్‌టేబుల్ సమావేశంలో వరదగాలన్న, బిచంద్రకాంత్, బుచ్చిబాబు,శ్రీనివాసులు,కుర్మయ్య,ఆంజనేయులు, పాల్గొన్నారు .

ఫుట్ బాల్ క్రీడాకారుడికి ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పోర్చుగల్ దేశం లిస్బన్ సిటీలోని బెనిఫిషియా ఫుట్ బాల్ క్లబ్ ట్రయల్స్ కు వెళుతున్న జిల్లా కేంద్రానికి చెందిన ఖాజా మైనద్దీన్ షాజీబ్ ను శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భానుకిరణ్ మాట్లా డుతూ జిల్లా క్రీడాకారుడు పోర్చుగల్ బెనిఫిషియా ఫుట్బాల్ క్లబ్ ట్రయల్స్ కు వెళుతుండడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కోచ్ వాజిద్ అలీ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న: ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్ నగర్



గత ఎన్నికల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నిలబెట్టు కున్నారు. ఈ విద్యా సంవ త్సరం (2024 - 2025) లోనే దేవరకద్ర కు డిగ్రీ కళాశాల మంజూరు చేయించి, విద్యారంగం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు ఎమ్మెల్యే. జియంఆర్ .గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేవరకద్ర నియోజకవర్గం లో ఎన్నికల నినాదంగా మిగిలిపోయిన డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి ఈ ప్రాంత విద్యార్థుల కలను నెరవేర్చారు ఎమ్మెల్యే జియంఆర్.రాష్ట్ర సచివాలయంలో డిగ్రీ కాలేజీ అనుమతులకు సంబంధించిన జీవో కాపీని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అందుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల ను మంజూరు చేయించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికు, డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కు, అధికారులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

నవతెలంగాణ బాలానగర్

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోనిమూర్తి ఘనపూర్ గ్రామంలో శుక్రవారం మహబూబ్‌నగర్ డీఆర్డీఏ అధికారి సుజనా బేగం చాలా అభివృద్ధి అధికారి శరత్ చంద్రబాబు. రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ కూలీలతో దినోత్సవం లో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

ఉద్యోగస్తులకు బదిలీ తప్పదు : మేనేజర్ రాజశేఖర్

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీ తప్పదని బ్యాంకు ఖాతాదారులకు మంచి పని చేస్తే ప్రజలు ఎప్పుడు కూడా మర్చి పోరని ఉద్యోగస్తులు బరువు అనుకోకుండా బాధతో పనిచేస్తే ప్రజలు ఎప్పుడు గుర్తించు కుంటారని సంగమేశ్వర గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజ శేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంగమేశ్వర గ్రామీణ బ్యాంకులో గత మూడు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ బదిలీ కావడంతో బ్యాంకు సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాల నుంచి మిడ్జిల్ మండల ప్రజలు బ్యాంకు ఖాతా దారులు, ఎంతోమంది బ్యాంకు బలోపే దానికి కృషి చేశారని వారు చేసిన సేవలు ఇప్పటికి మర్చిపోలేని ఆయన కొనియాడారు, బ్యాంకు సిబ్బంది కూడా ఎంతో సహకరించాలని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, బ్యాంకు సిబ్బంది మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వివక్షలో

జీపీ కార్మికులు

- సచ్చినా...పుట్టినా.. వీరికే అదనపు పని
- ఒక పోస్టుకు ...కార్మికులు ముగ్గురు
- పని బారం పెంచి సంక్షేమ మరిచిన పాలకులు
- గ్రామ పంచాయితీ కార్మికులకు 9నెలలుగా వేతనాల్లేవ్
- మల్టీ పర్పస్‌తో కార్మికుల సతమతం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో 12761 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. 36500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో నూటికి 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలే అధికంగా ఉన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 461 గ్రామ పంచాయితీలలో 2500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 441 పంచాతీలు మరో 5వందలు ఆవాసాలు ఉన్నాయి. వీటి పరిధిలో అధికారికంగా 1260 కార్మికులు పనిచేస్తుండగా అనధికారికంగా 1800ల మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వనపర్తి జిల్లాలో 185 గ్రామ పంచాయితీలు 900ల మంది కార్మికులు, గద్వాల జిల్లాలో 255 పంచాయితీలు 800 మంది కార్మికులు నారాయణపేట జిల్లాలో 280 గ్రామ పంచాయితీలు 1200ల మంది కార్మికులు పనిచేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయితీ కార్మికులకు 9 నెలలుగా వేతనాలు లేవు.పాత పంచాయితీలకు సైతం నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు.ఒక కొలువుకు ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. ఒక కార్మికునికి నెలకు ఇచ్చే వేతనం రూ.య 9500లను ముగ్గురికి పంచి ఇస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వెల్కిచర్లలో ఒకరి వేతనం ముగ్గురికి ఇచ్చి పనులు చేయిస్తున్నారు.తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామంలో సైతం వేతనం పంచి పనులు చేయిస్తున్నారు, రోజు కూలీ రూ. వెయ్యి ఉంటే ఇక్కడ మాత్రం రోజుకు రూ. 100కే పనులు చేయించుకుంటున్నారు. మల్టీవర్కర్స్ పద్ధతిలో నైపుణ్యం ఉన్న కార్మికులు సైతం పంచాయితీల్లో పనులు అన్ని నిర్వహిస్తున్నారు. నైపుణ్యం కల్గిన వారు సైతం ఆత్మగౌరవం చంపుకొని అన్ని రకాల పనులు చేయాల్సిన దుస్థితి ఉంది. సకల సౌకర్యాలు ఉండి మానసిక శ్రమతో పనిచేసే అధికారులు ఉద్యోగులకు వారి కింద వారి అవసరాల కోసమే కార్మికులతో పనిచేయించుకుంటున్న పరిస్థితులు మన కళ్లముందు కనిపిస్తోంది. కరోనా సోకిన రోగులను సైతం ఖననం చేసిన వీరికి కనీస గౌరవ మర్యాదలు లేకుండా బతకడానికి నెల వేతనాలు సైతం అందించడం లేదు. గ్రామాలను అద్దాల మాదిరిగా తీర్చిదిద్దే వీరికి సామాజిక గౌరవం ఎక్కడ ఉందని పలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. గ్రామ పంచాయితీలు స్థిరమైనవి రోజు రోజుకు అభివృద్ధి చెందేవి కాబట్టి ఎప్పుడైనా బద్రత రాదా అన్న చిరు ఆశతో వీరు తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒకరి జీతంతో ముగ్గురికి పైగా పనిచేయించే ఘటనలు అనేకం ఉన్నాయి. అందరికీ ఒకే రకమైన వేతనం ఇవ్వాలని జీవో ఉన్నా... స్థానిక నాయకులు గ్రామ అవసరాల రిత్యా అదనపు సిబ్బందిని నియమించుకున్నారు. కారోబారుగా ప్రకృతి వన నిర్వహణకు ఇతర అవసరాల కోసం నియమించుకొని ఒకరి జీతం ముగ్గురికి పైగా పంచుతున్నారు.

ఎంపీఓలు గ్రామ పంచాయితీ కార్మికులకు బీమా రూ. 10 లక్షలు చేయించాలని నిబంధనలు ఉన్నాయి. కాని ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులకు ఏడాది రెండు జతల బట్టలు, రెండు జతల చెప్పులు, అన్ని రకాల పనిముట్లు అందజేయాల్సి ఉంది. పారకలు, పారలు, గడ్డపారలు, కొడవళ్లు, గొడ్డలి సరఫరా చేయాల్సి ఉంది. మూడు నెలల కోసారి సబ్బులు, నూనెలు, గ్లౌజులు టోపీలు, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తపరీక్షలు చేసి రోగ నిర్ధారణ కార్యక్రమాలు చేబట్టాలి. ఇవి ఏవీ జరగడం లేదు. అత్యవసర సెలవులతో పాటు ఆదివారం సెలవులు సైతం కల్పించాలి. కార్మికుడు విదులకు రానప్పుడు కుటుంభ సభ్యుడు ఎవరైనా సరే పని చేసేవిధంగా వెసలు బాటు కల్పించాలి.ప్రమాదాలకు గురైె పాముకాటుకు గురై చనిపోతున్న వారికి బీమాతో పాటు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఉద్యోగ బద్రత, బీమా, ఫించను ఇచ్చేందుకు పాలకులు చర్యలు తీసుకోవాలి. గ్రామాలలో దేవర పండగలు చేసే సమయంలో సైతం వీరిపై వివక్ష చూపుతారు.

మేమెలా బతకాలి

ఊరిలో చెత్తపనులు చేసి మాజీవతం చెత్తలా మారింది. రోజు కూలీ రూ. 1000లు ఇస్తుంటే మాకు మాత్రం రూ. 100లు మాత్రమే ఇస్తున్నారు. అవి కూడా 9 నెలలుగా ఇవ్వడం లేదు. పాఠశాలలు తెరిచారు. పిల్లలకు బట్టలు, పుస్తకాలు , ఫీజులు వంటి వాటికి వేలల్లో ఖర్చు అవుతోంది. వేతనాలు ఇవ్వకుండా మా బతుకులు గడపాలి.

గ్రామపంచాయితీ కార్మికులు నాగర్‌కర్నూల్

నెలకు లక్షలు తీసుకునే ఉన్నత స్థాయి ఉద్యోగస్తులకు మొదటి తేదీన వేతనం ఇస్తారు. వారికి జీతంతో పాటు టీఎ, డీఎ, హెచ్‌ఆర్‌ఏ వంటి అలవెన్సులు, ఇతర సౌకర్యాలు ఉంటాయి. ఏ సౌకర్యానికి బద్రతకు నోచుకోని గ్రామ పంచాయితీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఆపితే వారి కుటుంభ పోషన ఎలా గుడుస్తాయి. అప్పు చేసి కుటుంభాన్ని గడపడం వీరికి గగనంగా మారింది. బడులు తెరవడంతో పుస్తకాలు నోటు బక్కులు,బడి ఫీజులు చెల్లించలేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఉద్యోగాల్లో పోటీ పడే ఆదిపత్య వర్గాలు గ్రామ పంచియితీ మున్సిపాల్టీల్లో కార్మికులుగా విధుల్లో చేరకుండా దళితులకే రిజర్వేషన్ ఇచ్చాయి. ఊరంతా శుబ్రం చేసి కుక్కలు, పందులు చివరికి దిక్కులేని శవాలను సైతం పూడ్చే బాధ్యత సైతం వీళ్లదే. మరోవైపున ఊర్లోకి ఏ అధికారి వచ్చినా... పండగ అయినా.. పబ్బం, బొడ్రాయి వంటి ఏ సందడి అయినా పాచి పనులు చేసేది వీరే. సామాజికంగా వెనకబాటుకు గురైన వీరికి కనీస సౌకర్యాలు ఉండవు. ప్రమాదావశత్తు చనిపోయినా బీమా వర్తించని వీరు అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆదారపడి మనుగడ సాగిస్తున్నారు.

ఉద్యోగ బద్రత కల్పించి వేతనాలు పెంచాలి



జిల్లాలో పంచాయితీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారు. వీరు చెత్త పనులు చేసి అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇంత చేసినా వీరికి కనీస వేతన చట్టం వర్తించడం లేదు. ముఖ్యంగా ఉద్యోగ బద్రత లేదు. ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించడం లేదు. ముఖ్యంగా మల్టిపర్పస్ విధానంను ఎత్తివేసి ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి. లేకుంటే గ్రామ పంచాయితీ కార్మికుల చేత ఆందోళన నిర్వహిస్తాం.

ఎన్.కురుమూర్తి,
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్‌నగర్ జిల్లా

పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

- కలెక్టర్ బి. విజయేందిర బోయి

నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2,డివిజనల్ అకౌంట్స్ అధికారుల పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అధికారులకు సూచించారు. శుక్రవారం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షతో పాటు, ఈ నెల 30 నుండి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరం లో ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు,గుర్తింపు అధికారులకు పరీక్ష నిర్వహణపై శిక్షణా అవగాహన సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. మంచినీరు, సీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.అభ్యర్థుల ను చెకింగ్,హాల్ టికెట్ పరిశీలన కు గుర్తింపు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని,మహిళా అభ్యర్థుల చెకింగ్ కు ప్రత్యేకంగా మహిళలను ఏర్పాట్లు చేయాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



మాతృ మరణాలు జరగకుండా నివారించాలి : కలెక్టర్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా నివారించాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం ఐడిఓసి(కలెక్టరేట్) లోని సమావేశ మందిరంలో మాతృమరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవ సమయంలో వివిధ కారణా లతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు.వైద్య చికిత్సలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండ కూడదని, డాక్టర్లకు వైద్య సిబ్బందికిసరైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాతృ మరణాలు జరగకుండా నివారించాలని ఆమె సూచించారు. జిల్లాలో 2021బి22 సంవత్సరం లో 27,2022-23 సంవత్సరం లో 11, 2023-24 సంవత్సరం లో 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఈ మరణా లకు ప్రసవ సంబంధ కారణాలు, ఇతర కారణాలతో జరిగినట్లు తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు, మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ,సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారం పై గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రసవానంతరం ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.ఏఎన్సి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మాతృ ఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, మాతా సంరక్షణ కేంద్రం హెచ్ఓడి డా.రాధ, ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా.రాం మోహన్, వైద్యాధికారులు, ఏఎన్ఎం,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై రోడ్డు ప్రమాదం

- నిలిచిపోయిన ట్రాఫిక్



నవతెలంగాణ -బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడా సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎవరికి ప్రమాదం జరగలేదు. హైదరాబాదు నుండి బెంగళూరు వెళుతున్న ఎర్రబట్టి లోడ్ లారీని వినికి భాగం నుండి ఢీకొట్టిన కంటైనర్ ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి : ఎమ్మెల్యే





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆటలు ఆడుతూ జిల్లాకు మంచి పేరు తీసుకో రావాలని మహబూబ్ నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడిపారు. ముందుగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పతాంజలి యోగా సమితి, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవం లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి యోగ క్రమం తప్పకుండా చేస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ, వి.మనోహర్ రెడ్డి, పాండురంగం, ఎల్ గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా కు మంచి పేరు తేవాలి

... జిల్లాకు మంచి పేరు తేవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం ఆవరణలో గల ఈత కొలను లో వేసవి శిక్షణా శిబిరం నందు స్విమ్మింగ్ శిక్షణ పొంది, స్విమ్మింగ్ లో మెలుకువలు నేర్చుకున్న విద్యార్థులకు ఆయన ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ లో మంచి శిక్షణ ఇచ్చి విద్యార్థులను తయారు చేసిన శిక్షకుల ను అభినందనలు తెలియజేస్తున్నాను అని, జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, నిర్వాహకులు మతిన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, బెజ్జుగం రాఘవేందర్ పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం .. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ...

జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

మహబూబ్ నగర్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా ఎస్పీ డి జానకిని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌ని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులను జిల్లా ఎస్పీకి పరిచయం చేశారు.

సహాయసహకారంలో ముందుటాం : ఎంపీటీసీ

నవతెలంగాణ- బాలానగర్



దేవాలయాలకు. పాఠశాలలకు విద్యార్థులకు. తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తున్న నేరాలపల్లి ఎంపీటీసీ లింగు నాయక్. రెండుసార్లు నేర్లపల్లి స్థానానికి ఎంపీటీసీగా ఎన్నికైన తన వంతు సహాయంగా ఆర్థిక సాయం దేవాలయాలకు పాఠశాల విద్యార్థులకుపుస్తకాలు అందిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి లింకు నాయక్. మండల పరిధిలోని ఈదమ్మ గడ్డ తండా క్రీడాకారులకు 20వేల రూపాయల ఆటల సామగ్రిని అందజేశారు.తాగునీటి కోసం అల్లాడుతున్న నేరలపల్లి గ్రామస్తులకు 13 వేల రూపాయలు హెచ్చించి బోర్ వేయించారు. హనుమాన్ దేవాలయానికి రెండు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి అందజేశారు. రాంజీ తాండకు చెందిన హనుమాన్ దేవాలయానికి 70 వేల రూపాయలు నేరాలపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వాయల్ కుంట తండాకు దేవాలయానికి లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎక్కువైపల్లి దేవాలయానికి 25000. చిన్నంగుల గండ దేవాలయానికి 50,000. గుడిబండ తండా హనుమాన్ దేవాలయానికి మేడిగడ్డ తండా దేవాలయానికి 20000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.అంతేకాకుండా పేదవారు ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దహన సంస్కరణ కోసం 5000 రూపాయలను అందజేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతనే లక్ష్యంగా ప్రభుత్వం చస్తుందని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నూతన మినరల్ వాటర్ ప్లాంటును మండల విద్యాధికారి మంజుల దేవి స్థానిక ఎంపిటిసి సభ్యులు మహమ్మద్ గౌస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ గ్రహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉచిత పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని విచారించారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని తెలిపారు. అంతకుముందుకు ఎమ్మెల్యేకు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, సాయిలు, వెంకట శివప్రసాద్, అశోక్ కుమార్, సంపత్ కుమార్, కృష్ణ యాదవ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రభావతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



మల్లు రవికి కాంగ్రెస్ నాయకుల స్వాగతం

- వికలాంగుల సంఘం విభాగం నాయకులు

నవ తెలంగాణ - వీపనగండ్ల



నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి వనపర్తి జిల్లా కేంద్రానికి మొదటిసారి రావడంతో వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్యక్షులు సూర్యవంశం, భానుకుమార్, ఆధ్వర్యంలో సంఘం నాయకుల స్వాగత ఉత్సవ ర్యాలీలో పాల్గొని ఎంపీ డాక్టర్ మల్లు రవికి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం సంఘం అధ్యక్షులు సూర్యవంశం భాను కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమలు చేయాలనిఎంపీకి ఎమ్మెల్యేకు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం సంఘం నాయకులు మహేష్ ,మధు, బీచుపల్లి, రాముడు ,ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

మిషన్ భగీరథ యాప్ సర్వే వేగంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ యాప్ సర్వే వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం ఖిల్లా ఘన పురం మండలం పరిధిలోని ఘనపూర్ జంగ మయ్యపల్లి పామరెడ్డిపల్లి సోలిపూర్ గ్రామంలో మిషన్ భగీరథ సర్వేపల్లి ను ప్రభుత్వ పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు మిషన్ భగీరథ సర్వే వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆయన ఆదేశించారు ప్రతి ఇంటికి నల్ల ద్వారా తాగనీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా సర్వే పక్కగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను సైతం వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, కల్వరాల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీడీవో శ్రీనివాసరావు సందర్శించి,విద్యార్థుల హాజరు శాతాన్ని రికార్డు లను పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజా వర్ధన్ చారి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శివుడు ,భాస్కర్, సత్యనారాయణ, శిరీష, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

మిషన్ భగీరథ సర్వే పూర్తి చేయాలి

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ను శుక్రవారం వనపర్తి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వణ అధికారి యాదయ్య ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ల సర్వేలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అదేవిధంగా రాబోయే వాతావరణ పరిస్థితుల దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి గ్రామపంచాయతీలో కాల్వలను, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.దోమలు అభివృద్ధి చెందకుండా ప్రజలు పరిసర ప్రాంతాలు శుభ్రపరుచుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి ,మండల అభివృద్ధి అధికారి పార్వతమ్మ పాల్గొన్నారు.

గొర్రెల కాపరి పై ముసలి దాడి

ఆత్మకూరు: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని మూలమల్ల గ్రామంలోని కృష్ణా నది ఒడ్డున జములమ్మ గుడి దగ్గర ఈరోజు ఉదయం గొర్లు మేపడానికి వెళ్లిన కానపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తిని కృష్ణా నది ఒడ్డున గొర్లు గడ్డిమేస్తుండగా ముసలి వచ్చి గొర్రెను తీసుకెళ్లింది. గొర్రెను కాపాడే క్రమంలో ఆంజనేయులు ప్రయత్నించగా ముసలి ఆంజనేయులు యొక్క కుడి కాలును పట్టుకొని నదిలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేసింది. ఇంతలోనే ఆంజనేయులు అప్రమత్తమై ముసలి నుండి బయటపడే ప్రయత్నం చేశాడు.అంతలోనే ముసలి తన కుడికాలును గాయపరిచింది. సమాచారం అందుకున్న స్థానికులు చేపలు పట్టేవారు గమనించి ఆంజనేయులు రక్షించే ప్రయత్నం చేశారు. వెంటనే అంబులెన్స్ ఫోన్ చేసి ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించారు. సంఘటనలతో పరిసర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు.

ముగిసిన మూడు రోజుల అంగన్వాడీల శిక్షణ

ఆత్మకూర్:పట్టణంలోని ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమం గత రెండు రోజుల నుంచి కొనసాగుతున్నది.శిక్షణ శుక్రవారంతో అంగన్వాడీల మూడు రోజుల శిక్షణ పూర్తి అయినట్లు ఆత్మకూరు సీడీపీఓ భారతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టులోని వివిధ సెక్టార్లలో గల అంగన్వాడి కేంద్రాలకు 35 గురు చొప్పున టీచర్లకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన కరికులం నూతన పాఠ్యప్రణాళిక, ప్రీ స్కూల్ ప్రాథమిక విద్య పై శిక్షణ ప్రొజెక్టర్ ద్వారా అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ,సూపర్వైజర్లు శ్రీలత, కవిత, నర్మద,వివిధ అంగన్వాడి కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

చెంచు మహిళ పై చిత్రహింసలు చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

అమరచింత: కొల్లాపూర్ మండలం మొల చింతల పల్లిలో చెంచు మహిళను అమానవీయంగా చిత్రహింసలకు గురిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీతమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చెంచు మహిళా పొలాన్ని రైతులు వెంకటేశ్వర్లు, శివుడు, శివమ్మ లు కౌలుకు తీసుకున్నట్లు తెలిపారు. ఆ రైతులు ఆ చెంచు మహిళను అదే పొలంలో కూలీ గా పెట్టుకుని వ్యవసాయ పనులను చేయించుకున్నారని గీతమ్మ తెలిపారు. మహిళపై అమానవీయంగా వ్యవస్థను చేసి కట్టేసి కంట్లో మర్మావయంలో కారం పెట్టి దారుణంగా కొట్టి చిత్రహింసలు చేశారని ఈమె ఆరోపించారు. చిత్రహింసలు చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

గ్రూప్ 2 కు దరఖాస్తు దారులకు ఉచిత గ్రాండ్ టెస్టులు

వనపర్తి రూరల్ :వనపర్తి గద్వాల జిల్లాకి చెందిన టీజీపీఎస్సీ గ్రూప్ 2 ఎగ్జామినేషన్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత గ్రూప్ 2 గ్రాండ్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వీరం సుబ్బారెడ్డి తెలిపారు. మొదటి గ్రాండ్ టెస్ట్ జూలై 8న 10 నుంచి 12:30 వరకు పేపర్ వన్ ఉంటుందని పేపర్ 2 మధ్యాహ్నం 1:30 నుండి 4:00 వరకు ఉంటుందని జులై 9న పేపర్ 3 ఉదయం 10 నుంచి 12:30 వరకు తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నుంచి 4 గంటల వరకు పేపర్ ఫోర్ ఉంటుందని రెండో గ్రాండ్ టెస్ట్ జూలై 15న 16న ఉంటుందన్నారు. 15 రోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 వరకు పేపర్ 1 పేపర్ 2 మధ్యాహ్నం 1:30 నుంచి 4:30 కు ఉంటుందని తెలిపారు. 16న పేపర్ 3 10 గంటల నుంచి 12 గంటల 30 వరకు పేపర్ 4 1:30 నుంచి 4:00 వరకు ఉంటుందని మూడో గ్రాండ్ టెస్ట్ జూలై 22న మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 వరకు రెండో పేపర్ మధ్యాహ్నం 1:30 వరకు 23న పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు నుండి నాలుగు గంటల వరకు ఉంటుందని జులై 30న నాలుగో గ్రాండ్ టెస్ట్ పేపర్ వన్ ఉదయం పదిగంటల నుంచి 12 గంటల 30 వరకు పేపర్ టు మధ్యాహ్నం 1:30 నుంచి 4:00 వరకు జూలై 31న పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు పేపర్ ఫోర్ మధ్యాహ్నం ఒకటే 30 నుంచి 4:00 వరకు ఉంటుందని మరిన్ని వివరాల కొరకు మా ఫోన్ నెంబర్ 08546293022 అడ్రస్ బీసీ స్టడీ సర్కిల్ మొదటి రైల్వే గేట్ దగ్గర టీటీ ఎన్ బిల్డింగ్ గద్వాల నందు సంప్రదించాలని ఆయన తెలిపారు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెబ్బేరు:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని అధికారికంగా 1వ వార్డ్ (అంబేద్కర్ నగర్) లో నిర్వహించారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యోగేష్ బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలి

నవతెలంగాణ-మదనాపురం

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో డ్రైడే ఫ్రైడే సందర్భంగా ఆయా వీధులలో ప్రజల ఇండ్ల వద్దకు జిల్లా నుండీ వచ్చిన అధికారులతో కలిసి వెళ్లి వర్షాకాలంలో సంభవించే వ్యాధుల నివారణకై పలు అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, కుమార స్వామి, మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,సురేష్ గౌడ్,ఏఎన్ఎం చంద్రమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవికి సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవిని వీపనగండ్ల మండలం సంపత్ రావు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల చంద్రయ్య శుక్రవారం వనపర్తి లో ఎంపీ డాక్టర్ మల్లురవిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ప్రజలకు సేవలు అందించడంలో ఆలతత్వం వద్దని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు శుక్రవారం నాడు ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్యం విద్య విద్యుత్ ఇరిగేషన్ శాఖలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న రాష్ట్ర ఆబ్కారి మరియు పర్యాటక శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన ఉంటుందని ముఖ్యమైన శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఒక్కో శాఖ పరంగా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేసినవి సమస్యలపై వివరాలు అడిగి ఆయన తెలుసుకున్నారు విద్యుత్ శాఖ పై ఆయన జిల్లా సబ్‌స్టేషన్ స్థితిగతులు కొత్త సబ్ స్టేషన్ల వివరాలు భూకేటాంపు ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యుత్ తీగల లైన్ షిఫ్టింగ్ లో వోల్టేజ్ ఉన్న గ్రామాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు ట్రెజరీ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని పని ప్రారంభించడంలో ఆలస్యం చేయవద్దని ఆయన అధికారులకు ఆదేశించారు విద్యాశాఖలో బడిలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య బడిబాట సందర్భంగా ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు నివేదిక ఇవ్వాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు అందించే ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన సూచించారు వైద్య శాఖలో జనవరి నుండి మే 2024 వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వచ్చిన ఔట్ పేషెంట్ల సంఖ్య ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేసిన సంఖ్య కారణలతో కూడిన నివేదికను సిద్ధం చేసి అందజేయాలని వైద్య శాఖ అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్య వైద్యం విద్యుత్తు ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన అధికారులు ఉన్నారు

జూరాల కాల్వ పూడ్చివేయడంపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మండలం సూగూరు గ్రామం రామేశ్వరాపురం శివారులో ఉన్న జూరాల కాల్వను పూడ్చివేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జూరాల అధికారులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామేశ్వరాపురం శివారులో జూరాల కాల్వ డిస్ట్రిబ్యూటరీ నెం 20 వద్ద ఎండీ.అరీఫుద్దీన్ అలియాస్ ముజాకర్ అనే రైతు పొలంలో 6.650 కి.మీ వద్ద ఫీడర్ ఛానల్ (పిల్ల కాల్వ) 20 ఏళ్లుగా ఉంది. ఈ కాల్వ ద్వారా సుమారు 70 ఎకరాలకు సాగునీరు అందుతోంది. కాని రైతు ఎండీ.అరీఫుద్దీన్ తన పొలంలో మామిడి తోట ను నాటుకోవడంతో తన పొలం గుండా వెళ్తున్న జూరాల కాల్వ వల్ల మామిడి మొక్కలు దెబ్బతింటాయని గత సంవత్సరం ఫీడర్ ఛానల్ కాల్వ ను పూడ్చి వేశాడు. ఆయకట్టు రైతులు సాగునీరు లేక తమ పంటలు ఎండిపోతుండడంతో జూరాల అధికారుకు ఫిర్యాదు చేశారు. దీంతో జూరాల డీఈఈ భావన, ఏఈ మతీన్, వర్క్ ఇన్స్ స్పెక్టర్ వెంకట్ రెడ్డి లు కాల్వ పూడ్చిన దగ్గరికి వచ్చి కాల్వ ఇవ్వాల్సిందేనని చెప్పారు. అనంతరం రైతులు తమ స్వంత ఖర్చులు పెట్టుకొని జేసీబీ తో పూడ్చిన కాల్వను తిరిగి తీయించుకున్నారు. మరోసారి ఈ ఏడాది మళ్లీ జూరాల కాల్వను పూడ్చి వేస్తానని ఎండీ. అరీఫుద్దీన్ రైతులను బెదిరించడంతో ఇటీవల మళ్లీ ఆయకట్టు రైతులు జూరాల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జూరాల ఎస్ఈ సత్యశీలా రెడ్డి ఆయకట్టు రైతులతో పాటు ఎండీ.అరీఫుద్దీన్ ను జూరాల కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని తన పొలంలో ఉన్న జూరాల కాల్వను పూడ్చి వేసే అధికారం లేదని నచ్చజెప్పారు. కాని జూరాల అధికారుల మాటలను లెక్క చేయకుండా తన పొలం లో ఉన్న జూరాల కాల్వను మరోసారి పూడ్చి వేశాడు. దీంతో ప్రస్తుతం పంటల సాగు సమయంలో తోటి రైతులను గత రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వ రూల్స్ కు విరుద్ధంగా జూరాల కాల్వ పూడ్చివేయడంపై జూరాల అధికారులు సీరియస్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం పెబ్బేరు తహసీల్దార్, పెబ్బేరు ఎస్ ఐ లకు కాల్వను పూడ్చిన రైతు ఎండీ.అరీఫుద్దీన్ పై చర్యలు తీసుకోవాలని రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

జిల్లా కలెక్టర్ కలిసిన ఎంపీ మల్లు రవి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి లు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిశారు జిల్లా కలెక్టర్ వీరిని సాధారణంగా ఆహ్వానించి పూల మొక్క ఇచ్చి సహకరించారు అనంతరం కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని వివిధ సమస్యలపై వారు చర్చించారు

మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్

అమరచింత: అమరచింత మున్సిపాలిటీ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో డ్రైడే సందర్భంగా హెల్త్ డిపార్ట్మెంట్, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ నూరుల్ నజీబ్ , చైర్ పర్సన్ మంగమ్మ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని సూచించారు. వార్డుల్లోని మురుగు కాలువల సమీపంలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా వర్కర్లు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లే మా దేవుళ్ళు : ఎంపీ,ఎమ్మెల్యే

నవతెలంగాణ- పెబ్బేరు



ఓటర్లే మా దేవుళ్ళు మేము పూజారులం మాత్రమేనని, దేవుడి మాన్యాలు కబ్జా చేసిన వారికి కటకటాలు తప్పవని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డిలు అన్నారు. శుక్రవారం పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన మల్లు రవి వనపర్తి నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెబ్బేరులో రంగాపూర్ బైపాస్ దగ్గర ఎంపీ డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో పెబ్బేరు పట్టణానికి చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో దేవుడి మాన్యాలు కబ్జా చేసిన వారికి కటకటాలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి జాతీయస్థాయిలో ఎంపీగా మల్లురవి సంయుక్తంగా పెబ్బేరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. పెబ్బేరును రెవెన్యూ డివిజన్ గా మారుస్తామని, కబ్జాకు గురైన సంతకు సంబంధించిన భూమిని కాపాడుతామని, 30 పడకల ఆసుపత్రిని నిర్మించి తీరుతామని, పెబ్బేరు పట్టణం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ మెజార్టీ అందించిన ఓటరు మహాసేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోటార్ సైకిల్ భారీ ర్యాలీతో వనపర్తికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల శైలజా కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ ఏర్పాటు ద్వారానే ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని సాధిస్తామని నమ్మి రాష్ట్ర సదన్ కోసం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదండ్ల పాటు కొనసాగిన టిఆర్ఎస్ ప్రగతి పాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని ఆయన చేసిన త్యాగాలను స్ఫూర్తిని స్మరించుకున్నా రవి ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన చివరిదశ పోరాటంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన ఆశయాలు సాధించడానికి నేటి యువకులు యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ మాణిక్యం రఘు వర్ధన్ రెడ్డి కౌన్సిలర్ నాగన్న యాదవ్ కంచరవి,తిరుమల్ స్టార్ రహీం గోవర్ధన్ చారి వెంకటేశ్వర చారి మహేశ్వర్ రెడ్డి జంబిల్ జోయఫ్ హుస్సేన్ రాము జానంపేట శీను, పూనగంటి సురేష్ గన్నోజుమోహన్ చారి రమేష్ చారి చాణిక్య చారి మానేష్ చారి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

మేనేజర్లకు ఘన సన్మానం

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలో పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన కల్మూరి కురుమూర్తి పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ విధులు నిర్వహిస్తూ మేనేజర్ గా ప్రమోషన్ పొందారు. పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన కల్మూరు వెంకటేష్, కల్మూరు దర్గయ్య, మల్లేష్ లు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతకు మార్గదర్శి కల్మూరి కురుమూర్తి నిలిచారన్నారు ప్రభుత్వ ఉద్యోగం కోసం వేచి చూడకుండా ఉపాధి కోసం ప్రైవేటు ఉద్యోగమైన చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్ లో సేల్స్ ఏజెంట్గా ఉద్యోగం పొంది నేడు పదోన్నతి పై పెబ్బేరు ట్రాక్టర్ షోరూమ్ కు మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు .ఏదైనా పని చేసుకుంటూ ఉపాధి పొందాలని ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూసి వృధా చేసుకోకూడదని వారు అన్నారు

పెబ్బేరు : బ్యాంకు మేనేజర్ అరవింద్ ను ఖాతాదారులు శుక్రవారం సన్మానించారు. పెబ్బేరు గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ అరవింద్ సంగారెడ్డి కి బదిలీ కావడం తో శాలువ తో సన్మానం చేశారు. పెబ్బేరు బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం పట్ల ఖాతాదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు స్టాఫ్, ఖాతాదారులు మహేశ్వర్ రెడ్డి, అశోక్ వర్ధన్ రెడ్డి, ఈశ్వరయ్య, హరీఫ్, చంటి నాయుడు, విజయ్, జయరాములు, బాలు, శ్రీరామ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ 2025 సంవత్సరానికి గాని ఉచితంగా కోచింగ్ ఇవ్వబడుతుందని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసెస్ కు సంసిద్ధం అయ్యే నిరుద్యోగ బిసి ఎస్సి, ఎస్టీ,ఈ బీసీ అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసినటువంటి వారికి ఉచితంగా పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత 9 నెలలు హైదరాబాదులో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. నాణ్యమైన స్టడీ మెటీరియల్ ఇవ్వబడుతుందని అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. అర్హులైనటువంటి 100 మందికి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థుల యొక్క వార్షిక ఆదాయం 5 లకల లోపు ఉండవలెనని ఎంపికైనటువంటి విద్యార్థులకు భోజనం వసతి స్కాలర్షిప్ 5000 ఇవ్వబడుతుందని ఆసక్తి గలవారు వనపర్తి జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల ఈనెల 19 నుండి జూలై మూడు వరకు దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న అభ్యర్థులకు జూలై 7న ఎంటెన్స్ ఎగ్జామ్స్ నిర్వహించబడనని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 08546293022, 04024071178, బీసీ స్టడీ సర్కిల్ మొదటి రైల్వే గేట్ దగ్గర గద్వాల నందు సంప్రదించాలని ఆయన తెలిపారు

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - వీపనగండ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకానికి 5 ఎకరాల భూమి కలిగి ఉన్న సన్న, చిన్న కారు, బోరు ,బావి నీటి వసతి ఉండే రైతులకు అవకాశం ఉంటుందని కోరారు.ఆసక్తి కలిగిన రైతులు పట్టాదారు పాస్బుక్ , ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు తో పాటు ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు గాని, ఎంపీడీవో కార్యాలయంలో గాని దరఖాస్తులు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలి

మదనాపురం : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో డ్రైడే ఫ్రైడే సందర్భంగా ఆయా వీధులలో ప్రజల ఇండ్ల వద్దకు జిల్లా నుండీ వచ్చిన అధికారులతో కలిసి వెళ్లి వర్షాకాలంలో సంభవించే వ్యాధుల నివారణకై పలు అంశాలపై అవగాహన కల్పించారు.దోమ లార్వాలను గుర్తించి తొలగించారు.టైర్లలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసేయాలన్నారు.ఆయా ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వివరించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమ తెరలను వాడాలని సూచించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, కుమార స్వామి, మండల హెల్త్‌సూపర్వైజర్‌ప్రమీల,సురేష్‌గౌడ్,ఏఎన్ఎం చంద్రమ్మ, ఆశాలు,పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి ఎమ్మెల్యే తూటి మెగా రెడ్డి జడ్పీ చైర్పర్సన్ ,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు నేషనల్ మరియు డిస్టిక్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుగుణ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు

పెబ్బేరు :అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పెబ్బేరులో పిజెపి క్యాంప్ గ్రౌండ్ లో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంతోష్, సాయినాథ్, వైనమోని. మాహేష్,వెంకటేష్,దయాకర్‌రెడ్డి,ఎల్ల స్వామి, దుర్గాప్రసాద్,చిన్నరాములు,అంజి, జి.బాలవ ర్ధన్, శివనారాయణ, డాక్టర్.సలీం,ఖాజా, డాక్టర్. పవన్ కూమార్,శంకర్,లక్ష్మణ్ నాయిక్, నాగరాజు, లక్ష్మణ్ నాయిడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: పట్టణంలోని ఎంపీ రామన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మదనాపురం :పట్టణంలోని ఎస్సై శేఖర్ రెడ్డి మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలఆవరణలో .శుక్రవారం అవగాహన కల్పించారు.కార్యక్రమంలో యోగ శిక్షకులు హను మంతు, హరీష్, మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి,నాయకులు రాజశే ఖర్ యాదవ్, వెంకటేశ్వర్లు ,కృష్ణ,రాములు, పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ :నిత్య జీవితంలో ఎంతో బిజీగా గడిపే మనకు యోగ జీవన ప్రమాణాలను పెంపొందిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత అన్నారు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో అంతర్జా తీయ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్ర మంలో న్యాయమూర్తులు వి రజిని జానకి శ్రీలత న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్ కార్యదర్శి బాలనాగయ్య ,నిత్య మహిళా ధ్యాన యోగా కేంద్రం నిర్వాహకురాలు శోభావతి న్యాయవాదులు తదితరుల పాల్గొన్నారు

ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్



పట్టణంలో గురు వారం సాయంత్రం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. . అనంతరం శివాలయం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి బాలసంచ కాల్చి వేడుకగా జరుపుకున్నారు.కార్యక్రమంలో ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులునల్లగొండ శ్రీనివాసులు, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ యువజన సంఘ కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, తిపుడం పల్లి అశోక్ సింగ్, శ్రీనివాసులు, అనిత, విజయలక్ష్మి, స్వప్న, కాజన్న, రాఘవేందర్, వంశీ ,మని వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ పట్టణంలో డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం పదో వార్డు నందు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,కమిషనర్ నాగరాజు,వార్డు కౌన్సిలర్ తాబ్సుమ్ మోసిన్,వివిధ వార్డు అధికారులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

నవతెలంగాణ - తెలకపల్లి

ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి, తెల్కపల్లి, మండల విద్యా వనరుల కేంద్రం, భవిత విలీన విద్యా వనరుల కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులపట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయా పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల రికార్డులను, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ప్రభుత్వం పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలను మరియు నోటు పుస్తకాలను, ఏకరూప దుస్తులను తప్పనిసరిగా అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మంచిగా చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. భవిత విలీన విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సేవలను గురించి ఐఈఆర్పీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు. అదే విధంగా రోజువారిగా మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థుల సంఖ్యను ప్రధానోపాధ్యాయులు మొబైల్ యాప్ ద్వారా ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది కాశీనాథ్, వెంకటేష్, ఐఈఆర్పీలు రాజవర్ధన్ రెడ్డి, బాల్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

జకినాలపల్లిలో ఆలయ భూములకు టెండర్లు



నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానం భూములకు 2సంవత్సరములకు గాను కౌలు టెండర్లు గురువారం దేవాలయ కార్యనిర్వహణ అధికారి సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ తరపున పర్యవేక్షణ అధికారి తిరుపతయ్య ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. జగనాలపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 66, 69, 70, 71లలో 5 ఎకరాల 20 గుంటల భూమిని గుండ్లపల్లి వెంకటయ్య, 32వేలు వేలంపాడి సొంతం చేసుకున్నారు. అదేవిధంగా సర్వేనెంబర్ 180, 187లలో 21-36 గుంటల భూమిని వేలంపాటలో గ్రామానికి చెందిన కొమ్మగోని గిర్క రాములు గౌడ్ ఒక లక్ష 57వేలు వేలం పాట పాడి సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, దేవాలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, మహేష్, గ్రామ పెద్దలు రైతులు, ప్రజలు, ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం





నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో శుక్రవారం హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యుల చేత ఉచిత వైద్య శిబిరాన్ని జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు జమ్ముల సతీష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాను రోగరహిత జిల్లాగా మార్చడమే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి, గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మందులు, కళ్ళజోడు, కంటి చుక్కల మందు, ఈసీజీ, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ నాయకులు కొండా నగేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రిలో అధిక మొత్తంలో డబ్బులు చెల్లించలేక ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తూ నానా రోగాల బారిన పడుతున్నారనే ఉద్దేశంతోనే జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవసేవయే మాధవ సేవ అనే దృక్పథంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ముందు ముందు ప్రతి గ్రామంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, నాగర్‌కర్నూల్ జిల్లాను రోగ రహిత జిల్లాగా గుర్తించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని సతీష్ రెడ్డి అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం ఇంత గొప్పగా విజయవంతం కావడానికి స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారం మరువలేనిదని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యశోద ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్, వైద్య అధికారులు జయ సాయి, ప్రతిభ, సంతోషి, ఉమాదేవి, గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - వంగూరు



వంగూరు మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వెటర్నరీ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామానికి దాదాపు రూ.80 కోట్ల వరకు అభివృద్ధి పనులకు గాను మంజూరు అయినట్లు తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒక బ్యాంకు మిల్క్ సెంటర్‌కు కొత్త భవనం రోడ్ల విస్తరణ సెంటల్ లైటింగ్ అన్ని అంగుళాలలో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దడంతోపాటు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దటంలో ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. ఎక్కడ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం చేయటంలో నా వంతు కృషి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఎం సోదరుడు అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ కెవిఎన్.రెడ్డి, మండల అధ్యక్షులు పండితరావు, కృష్ణారెడ్డి, వేమారెడ్డి, లాలు యాదవ్, పి.కృష్ణారెడ్డి, వెంకట్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

- 12ఏళ్ల క్రితం చదువు పూర్తి చేసిన విద్యార్థిని వద్ద డబ్బులు వసూలు
- బోనఫైడు ఇవ్వడానికి రూ.5,700 వసూలు చేసిన యజమాన్యం
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- కలెక్టర్ స్పందిస్తారో లేదో చూడాలి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్





కల్వకుర్తి పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. డబ్బు సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతూ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలున్నాయి. కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం ఆగడాలు మితిమీరిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన అనూష అనే విద్యార్థిని 12 సంవత్సరాల క్రితం పాఠశాలలో చదువు మానేసింది. ఆమె పై చదువుల కోసం బోనఫైడ్ సర్టిఫికెట్ అవసరం ఉండడంతో పాఠశాల వద్దకు వెళ్లగా రూ.5,700 చెల్లిస్తేనే బోనఫైడ్ సర్టిఫికెట్ ఇస్తామంటూ కారాకండిగా చెప్పారు. దీంతో విద్యార్థినితో పాటు వారి తల్లిదండ్రులు కంగుతిన్నారు. 2013-14, 2014-15 విద్యా సంవత్సరంలో అనూష ఇక్కడ 3, 4 తరగతులు మాత్రమే చదివింది. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం అక్కడి నుంచి వెళ్ళిపోయింది. ఆ సమయంలో ఎలాంటి ఫీజు బకాయి లేకపోవడంతో టీసి, బోనఫైడ్ సర్టిఫికెట్ యాజమాన్యం ఇచ్చారు. మళ్ళీ బోనఫైడ్ సర్టిఫికెట్ అవసరం ఉండడంతో పాఠశాల యాజమాన్యాన్ని ఆశ్రయించగా రూ.5,700 చెల్లించాలని చెప్పినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. వికాస్ ఎక్సలెంట్ పాఠశాలలో యాజమాన్యం విచ్చలవిడిగా విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం రూపొందించిన నిబంధన ప్రకారం బుక్స్, తదితర సామాగ్రి విక్రయించరాదని నిబంధనలు ఉన్నప్పటి నిబంధనలు యాజమాన్యం గాలికి వదిలేసి పాఠశాలలో బుక్స్, యూనిఫార్మ్ విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిబంధనలు తుంగలో తొక్కిన సదరు పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

- ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందిస్తారా..!

కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం ఆగడాలపై అనూష కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జిల్లా విద్యాధికారి పైరవీకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోయి ప్రైవేట్ పాఠశాలలను పెరిగిపోతుంది. ఈ అంశంపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి దృష్టి సారించడం లేదని అభిప్రాయం వ్యక్తమవుతుంది. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18మంది ఉపాధ్యాయులు ఉంటే వంద మంది విద్యార్థులు కూడా సక్రమంగా లేరు. దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పగానే తెలుస్తుందని అభిప్రాయం అర్థమవుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్



కందనూలు..



నాగర్‌కర్నూల్ రూరల్..

నవతెలంగాణ-కందనూలు

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ వారు కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామరావు, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆయుష్ వైద్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ సబిత పాల్గొన్నారు. కార్యక్రమంలో మౌనిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, శ్రీనిధి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, యోగా గురువులు సుదర్శన్, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : ఇంటర్నేషనల్ యోగ డేను పురస్కరించుకొని ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సిబ్బందితో సహా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ టీ.భరత్, డీఎస్పీ శ్రీనివాస్, అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ చారి, సీఐలు, ఆర్ఐ జగన్, ఆర్ఎస్సై గౌస్ పాషా, ఎస్సైలు పాల్గొన్నారు.

బిజినేపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల వడ్డేమాన్‌లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గోపాల్ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.కతలప్ప, ప్రధానోపాధ్యాయులు సంజీవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ జిల్లా అధ్యక్షులు అల్వాల అర్జున్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలకపల్లి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా నిర్వాహకులు ఎర్ర గిన్నెల రవికుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యోగా నిర్వాహకులు సంఘీ శెట్టి చంద్రశే ఖర్, వై రవికుమార్, సాయిబాబు, ఉమాపతి, వెంకటరెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఊరుకొండ : అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ముచ్చర్లపల్లి గ్రామంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ అధ్యక్షతన యోగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గడ్డం మహేందర్, మేకల వెంకట్ నర్స్, రాజ్ నారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తలసాని తిరుపతి రెడ్డి, మాడుగుల రాజు, ఆనంద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చెంచు మహిళపై పాశవిక దాడి ఘటనపై విచారణ జరిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- దోషులను కఠినంగా శిక్షించాలి
- బాధితురాలి మహిళకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి



కొల్లాపూర్ రూరల్..



పెంట్లవెల్లి..

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మొలచింతలపల్లి చెంచు మహిళపై పాశవిక దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం, మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ ఘటనపై శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొలచింతలపల్లి గ్రామంలో చెంచు మహిళను అర్ధరాత్రి కాళ్లు చేతులు కట్టేసి కంట్లో కారం చల్లి ప్రైవేట్ భాగాలపై డీజిల్ పోసి కాల్చిన వైనం నేడు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఇట్లాంటి ఘటనలు ప్రతిరోజు ఏదో ప్రాంతంలో ఏదో మూలన జరుగుతా ఉన్న పోలీసు యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయన్నారు. పోలీసు వ్యవస్థ గ్రామాలలో తిరుగుతూ మహిళా చట్టాలు ఇతర అంశాలపైన పోలీసులు ప్రజల్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో రోజుకు ఒక్కసారి అయినా పోలీస్ పెట్రోలింగ్ తిరిగే పరిస్థితి లేదన్నారు. అదే విధగా ఆ బాధిత మహిళ కుటుంబానికి ప్రభుత్వం 10ఎకరాల భూమి ఇవ్వాలి, రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళపైన జరిగిన పాశవిక దాడిని ఖండించి, విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉండాలని, ఇలాంటి పాశవిక దాడులకు, అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేసి, కఠిన చర్యలు చేసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు లలితమ్మ, ఎండీ.సలీం, బాల కిరణ్ కుమార్, ముంతాజ్ అలీ, నాయకులు జల్లాపురం సురేందర్, బత్తిని, రాజు, రాముడు, అంజి నాయక్, బాల స్వామి, రమణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కందనూలు..

పెంట్లవెల్లి : మొల్లచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళను చిత్రహింసలు పెట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో నిరసన చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, ఐద్వా మహిళా సంఘ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, మహిళా సంఘం నాయకులు మల్లేశ్వరమ్మ, మహాలక్ష్మి, ఓంకారమ్మ, చిట్టెమ్మ, సీఐటీయూ నాయకులు తిమ్మస్వామి, శ్రీనివాసులు, సురేషు, చిట్టెమ్మ కేవీపీఎస్ నాయకులు లక్ష్మయ్య మహేష్, సురేషు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి బాధితురాలు ఈశ్వరమ్మను వారి కుటుంబ సభ్యులను చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కోకన్వీనర్ శ్రీదేవి కలిసి బాధితులతో మాట్లాడారు. ఒళ్లంతా గాయాలతో అత్యంత దయనీయ పరిస్థితుల్లో బాధితురాలున్నారు. బాధిత కుటుంమాన్ని దోషులు భయభ్రాంతులకు గురిచేసినట్లుగా కనబడుతుంది. ఈ దారుణానికి పాల్పడిన వాళ్లు బండి వెంకటేశు, బండి శివుడు, బండి శివమ్మ, బండి అనూష, బండి మహేష్, కృష్ణయ్య, వెంకటమ్మ, పాండు ప్రధానంగా ఉండగా అందులో ఒకరిద్దరిని మాత్రమే అరెస్టు చేసి మరి కొంతమంది కుటుంబ సభ్యులను బాధిత కుటుంబ సభ్యులను కూడా అరెస్టు చేయడం వలన బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకి గురవుతున్నారు. ముఖ్యంగా దోషులను తప్పించడానికి మంత్రి అండదండలు చెబుతున్నారు. అమాయక చెంచు కుటుంబానికి న్యాయం జరగాలంటే ముందు ఈ చర్యలకి పాల్పడిన వాడిని ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలి. దోషులపై అత్యాచార, అక్రమ నిర్బంధ వేధింపుల చట్టాలను పెట్టి, తక్షణమే బాధితులకు ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆమె వెంట మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు కస్తూరి, శాంత, వనపర్తి జిల్లా కన్వీనర్ అనిత ఉన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : మూడు రోజుల క్రితం కొల్లాపూర్ మండలం మొలచింతపల్లి గ్రామ చెంచు మహిళపై జరిగిన పాశవిక దాడిని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు సుప్తావస్థను వీడి అట్రాసిటీ కేసులో అరెస్టయిన నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో తక్షణమే అరెస్టులు జరగక పోతే అఖిల పక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ పరమేష్ మాదిగ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ రూరల్..

మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-అచ్చంపేట



మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీఓ భవనంలో మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు 55వేల మంది పనిచేస్తున్నారని, గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు జీతాలు మాత్రం నెలకు అర్ధా నెత్తికి బురదలాగనే ఉన్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతినెల రూ.3వేల జీతం ఇస్తామని ప్రగల్భాలు పలికారు. కానీ అమలు చేయలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇస్తామని వాగ్దానాలు చేశారు. కానీ ఎనిమిది నెలలు అవుతున్న నేటికీ అమలు చేయడం లేదని మండిపడ్డారు. జనవరి నుంచి జూన్ వరకు 6 నెలల పెండింగ్ జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు గుడ్లు, కూరగాయలు, పెట్టడానికి లక్షలలో అప్పులు చేశారని, ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని నమ్మకంతో బంగారం తాకట్టు పెట్టి పిల్లలకు భోజనాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు బిల్లులు రాకపోయినా మాకు సంబంధం లేదు. మీరు వారంలో మూడు రోజులు కోడిగుడ్లు, పిల్లలకు పెట్టాల్సిందేనని వత్తిడి తెస్తున్నారన్నారు. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు దిక్కు తోచని స్థితిలో పడుతున్నారని అన్నారు. ఒక్క విద్యార్థికి 4 రూపాయల 60 పైసలు ఇస్తే ఏమి భోజనం పెట్టాలని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి పెండింగ్ జీతాలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈనెల 24న జరిగే ఆర్డీఓ ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ నూతనంగా ఎన్నికైన మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ అధ్యక్షురాలుగా పల్లవి, కార్యదర్శిగా స్వాతి, ఉపాధ్యక్షురాలుగా కలమ్మ, సాయిలమ్మ, సహాయ కార్యదర్శిగా లాలి, కోశాధికారిగా మౌనిక, సహాయ కార్యదర్శిగా భారతమ్మ, జయమ్మలు, ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు.

నవతెలంగాణ 4
నారాయణపేట
శనివారం జూన్ 22, 2024 www.navatelangana.com

ఆకస్మికంగా మున్సిపల్ కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజా పాలన ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే అప్లోడ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం నారాయణపేట మున్సి పల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్‌లో ఎలా అప్‌లోడ్ చేస్తున్నారో దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న షీ టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ సునీతకు సూచించారు.

రైతు చట్టాలపై అవగాహన



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని అమీన్పూర్, సామనూర్ గ్రామాలకు చెందిన రైతులకు రైతు చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ దత్తాత్రేయ ,అడ్వకేట్ రైతులకు న్యాయ సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ గణేష్‌రెడ్డితో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో .. మానసిక ప్రశాంతత : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రపంచ 10వ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని సిబ్బందితో కలిసి యోగా నిర్వహించారు. మొదటగా యోగా శిక్షకుడు సురేష్ యోగాను సిబ్బందికి తెలియజేస్తూ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, ఆసన ములు సిబ్బందితో చేయించారు. యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ తో సహా సిబ్బంది అందరూ వివిధ రకాల ఆసనాలు, వివిధ రకాల ప్రాణాయామములు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా సిబ్బందికి పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతదేశంలో యోగా పుట్టడం మన అందరి అదృష్టం అని అన్నారు. యోగా అనేది వయస్సుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధన మని పేర్కొన్నారు. యోగా వల్ల అనారోగ్యాల బారిన పడకుండా, శారీరక ధృఢత్వాన్ని కాపాడుతూ ఉండవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్లు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని , పోలీసులు ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రతిరోజు యోగా, ధ్యానం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. యోగా ప్రాణాయామం, ఆసనాలతో మానసిక, శారీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. గుండెకు, శరీరానికి, మనసుకు అన్నిటికీ యోగా ఉత్తమమైన మార్గమని తెలిపారు. పోలీసులు ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యానికి పొందాలని సూచించారు. ఈ కార్యక మంలో అదనపు ఎస్పి నాగేంద్రుడు, డిసిఆర్బి డీఎస్పీ మహేష్, సీఐలు రామ్ లాల్, శివ శంకర్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ఐ శివశంకర్ పోలీసులు, ఆర్మడు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో శుక్రవారం యోగా దినోత్సవం నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. శ్వాస, వ్యాయమాలతో కూడుకుని మనసులోని ఒత్తిడీని ఆందోళన తగ్గించుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల, ప్రవేట్ పాఠశాల. నోబుల్ టాలెంట్, పీస్ ఏంజెల్స్ హై స్కూల్, భారతి స్కూల్, రిషి, ఆక్స్ఫర్డ్ హై స్కూల్, ప్రతిభ హై స్కూల్, శ్రీవాణి హై స్కూల్, పలు ప్రైవేటు పాఠశాల ఆవరణలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఊట్కూర్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ యువ కులు ,నెహ్రూ యువ కేంద్రం సభ్యుల ఆధ్వర్యంలో ఊట్కూర్ మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూయువకులు యోగా తప్పని సరిగా చేయాలని, యోగా వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సూచించారు. ప్రపంచానికి యోగాని పరి చయం చేసింది మన భారత దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ప్రతి రోజూ యోగా చేయాలని కోరారు.అలాగే మండలంలోని చిన్న పొర్ల గ్రామ ంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యా ర్థులు యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు నవీన్ గౌడ్ , మహేష్, కుషాల్,నందకిషోర్, యువకులు పాల్గొన్నారు.

మక్తల్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషద్ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులచే యోగా ఆసనాలు చేయించారు.అలాగే మక్తల్ మండలం లోని కర్ని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థుల చే యోగ ఆసనాలు చేయించారు. ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ యోగాతో మానసింకంగా, శారీరకంగా ఆరోగ్యాంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లప్ప , రఘువీర్ నరేష్ రూప తదితరులు పాల్గొన్నారు.

తుర్కచెరువుకు ..
నిధుల మంజూరుపై హర్షం



నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10ఏళ్ల అధికారంలో ఉండి హామీలకే పరిమిత మైన తుర్కచెరువు నిర్మాణానికి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే తుర్కచెరువు నిర్మాణం కోసం సుమారు రూ.12కోట్లు మంజూరు చేయడం హర్షదాయకమని, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఇరు గ్రామాల ప్రజలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జకినాలపల్లి-ఇప్పపహాడ్ గ్రామాల మధ్య గల తుర్కచెరువు నిర్మాణం కోసం మొదటి విడత రూ.5కోట్ల 67లక్షల 79వేలు మంజూరైనట్లు వారు తెలిపారు. రెండో విడతలో కూడా రూ.5కోట్ల 67లక్షల 79వేలు మంజురవుతా యని పేర్కొన్నారు. తుర్కచెరువు నిర్మాణం విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. నిధులు మంజూరు చేయడం ఎంతోమంది రైతులకు.. సుమారు 10 గ్రామాల ప్రజలకు మేలు చేసినారని వారు పేర్కొన్నారు. తుర్కచెరువు నిర్మాణం వల్ల వేల మంది రైతులు పంటలు సాగు చేసుకుంటారని.. ఇందుకు అన్ని విధాలుగా సహకరిం చిన స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏరువాక సాగారో..

- సాగుకు శ్రీకారం చుట్టనున్న అన్నదాతలు
- పొలాన్ని దున్నేందుకు సిద్ధమైన కర్షకులు
- ఎద్దుల ఊరేగింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- నేడు ఏరువాక పౌర్ణమి



నవ తెలంగాణ - నర్వ

నాగరికత ఎంత ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. దుక్కి దున్నందే తిండి దొరకదు.. రైతు లేనిదే పూట గడవదు.. పట్టెడన్నం పుట్టదు. అన్నదాతలు మొదట దుక్కి దున్నడాన్ని ఏరువాక పౌర్ణమి అంటారు. ఓషదులకు, సస్యానికి అధిపతి అయిన చంద్రుడు జ్యేష్ట నక్షత్రానికి చేరువలో ఉన్న సమయంలో ఏరువాక పౌర్ణమి శుభ ఫలితాలను అందిస్తాడు. అందుకే జ్యేష్ట పౌర్ణమిన మొదటిసారి రైతులు పొలాన్ని దున్నుతారు. శనివారం ఏరువాకను ఘనంగా జరుపుకొనేందుకు రైతులు, ప్రజలు సిద్ధమయ్యారు. నాగరికత ఎంత ముందుకు సాగినా.. సైన్స్‌పరంగా ఎంత అభివృద్ధి సాధించినా..నాగలి లేనిదే పని జరగదు..దుక్కి దున్ననిదే తినడానికి తిండి దొర కదు..రైతు లేనిదే పూట గడవదు..పట్టెడన్నం పుట్ట దు.. జాతికి వెన్నెముకగా నిలిచిన రైతన్న జరుపుకొనే పండుగే ఏరువాక పౌర్ణమి.. ఏరువాక పండుగను ఘనంగా జరుపుకునేందుకు నడిగడ్డ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారు. వ్యవసాయదారులు ఏరువాక పండుగను జ్యేష్ట పౌర్ణమిన జరుపుకొంటారు. తెలుగు సంవత్సరంలో జేష్ట మాసం మూడవనెల కాగా, మొదటిపక్షంలో రోహిణి కార్తె తర్వాత మృగశిర కార్తె వస్తుంది. ఈ కార్తెలో ఎండల ప్రభావం తగ్గి ముంగిళ్లు చల్లబడతాయన్న నానుడి మాట. అంతేకాదు జ్యేష్ట పౌర్ణ మి నాటికి తొలకరి పలుకరించకమానదు.ఇందు కు కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొనే పండుగను కృషి పూర్ణిమ, మాల పూర్ణిమ,ఏరువాక పూర్ణిమ అంటారు. ఏరువాక అంటే నాగలితో దుక్కి ప్రారంభమవుతుందని అర్థం ఉంది. ఆరుగాలం రైతులకు అన్నివిధాలా అండగా ఉండి పంట పొలాల్లో తమతోపాటు శ్రమించే పశువులను ఏరువాక నాడు పూజిస్తే కాలం కలిసొస్తుందని నమ్మకం. అందుకే రైతులు ఏరువాకను సంప్రదాయ పండుగగా జరుపుకొంటారు.

జ్యేష్ట పూర్ణిమ విశిష్టత..

నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి నక్షత్రం జ్యేష్ట అని జ్యోతిష్యశాస్త్రం చెబుతున్నది. ఈ నక్షత్రం చంద్రుడు కూడి ఉండే రోజు కావడం ఎంతో విశేషం. చంద్రుడు ఓషదులకు అధిపతి. ఓషదులు అనగ మంచు, ఎరువు, సూ క్ష్మధాతువులు అని అర్థం. ఇవన్ని ఉంటేనే వ్యవసాయం ఫలసాయాన్ని ఇస్తుందన్న నమ్మకం రైతుల్లో ఉంది. అందుకే జ్యేష్టపౌర్ణమిన వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు.

పండుగ జరుపుకొనే విధానం..

ఆరుగాలం కష్టించే రైతన్నకు తోడుగా వారి కష్టా ల్లో భాగం పంచుకుంటూ అన్నివిధాలా అండగా ఉండే పశువులను ఏరువాక పౌర్ణమి రోజు ఉదయానే చెరువులు, కుంటల వద్దకు తీసుకెళ్లి స్నానాలు చేయించి వాటి కొమ్ములకు రంగులు వేస్తారు. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు, కుచ్చులు కట్టి శరీరం నిండా రంగులు అద్దుతారు. ఆర్థికస్థోమత ఉన్న రైతులకు ఎద్దులను నూతన వస్త్రాలతో అలంకరించి ఇంట్లో ఉన్న గాటి వద్దకు తీసుకొస్తారు. పండుగ సందర్భంగా చేసిన పొంగలిని నైవేద్యంగా పెట్టి ఆ గాటికి దూప, దీపాలతో పూజలు చేసి చల్లంగా చూడమని వేడుకుంటారు. సాయంత్రం మంగళవాయిద్యాలతో ఊళ్లో ఉన్న పశువులన్నింటినీ ఒక దగ్గరకు చేరుస్తారు. అక్కడి నుంచి పశువుల ఊరేగింపు ప్రజల కేరింతల మధ్య కనులపండుగగా సాగుతుంది. ఎద్దులతోపాటు నాగలిని ఎర్రమట్టి,సున్నంపట్టెలతో అలంకరించి పొలం వద్దకు వెళ్తారు. ఈ ఏడాది రైతు కుటుంబంలో ఎవరి పేరుపైన బలం ఉందో వారు దుక్కిని దున్ని పొలం పనులు ప్రారంభిస్తారు.

ఏరువాక తాడు తెంచడం..

దుక్కి దున్నడానికి వెళ్లే ముందు ఊరి పొలిమేరలో పుంటినారతో తోరణాన్ని కడతారు. తోరణానికి రూపాయలు, జిలేబీలు, గారెలు, గజ్జెలు తదితర వస్తువులను రైతులు అలంకరిస్తారు. వాటిని చెరకోలతో కొడుతూ ఎవరికి దొరికిన వస్తువును వారు తీసుకెళుతుంటారు. ఈ విధంగా చేయడంతో పశువులకు మేలు కలుగుతుందని రైతుల నమ్మ కం. దీనినే ఏరువాక తాడు తెంచడం అని పేర్కొంటారు. ఈ ఆచారాన్ని, పండుగను విష్ణు పురాణంలో సీత యజ్ఞంగా పిలువబడేదని ప్రతీతి.

ఏరువాక పండుగకు సర్వం సిద్ధం..

ఏరువాక పండుగను ఘనంగా జరుపుకొనేందుకు నడిగడ్డ రైతులు,ప్రజలు సన్నద్ధమయ్యారు.పం డుగ సందర్భంగా శుక్రవారం ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఉత్సవాలకు సంబంధించిన వాటిని కొనుగోలు చేయడంలో రైతులు నిమగ్నమయ్యారు. నర్వ మండల కేంద్రం తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఏరువాక తాడు తెంచే ఉత్సవాన్ని నిర్వహించేందుకు, ఎడ్ల ఊరేగింపునకు కావాల్సిన ఏర్పాట్లకు నిర్వాహకులు శ్రీకారం చుట్టారు.

ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష మళ్లీ నిర్వహి ంచాలని, సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరుపాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయా లని, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాత బస్టాండ్, వీర సావర్కర్ విగ్రహం వరకు విద్యార్థులతో ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యా రంగంలో పోటీ, ప్రవేశ పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టీఏ, విద్యా మంత్రిత్వశాఖ అత్యంత బాధ్యతారాహిత్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్‌టీఏ సంస్థ ప్రారం భం నుంచి మొత్తం విద్యా వ్యవస్థను అపహాస్యం చేసిందని అన్నారు. దేశంలో పరీక్షల నిర్వహణలో పూర్తిగా అసమర్థంగా ఉందని అన్నారు. నీట్ పేపర్ లీక్ తాజాగా యూజీసీ ఎన్ఈటి 2024 పరీక్ష సమగ్రంగా నిర్వహించడంలో వైఫల్యం ఎన్ టీ ఏ భాధ్యత రాహిత్యానికి, యూజీసీ ఎన్ఈటి పరీక్షను రద్దు పారదర్శకత్వానికి నిదర్శనం అన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ కుమార్ మాట్లా డుతూ ఎన్ టీ ఏ సంస్థ యూజీసీ నీట్ పరీక్షను ప్రతి సంవత్సరం కంప్యూటర్ బెస్ట్ విధానంలో పరీక్షలు నిర్వహి స్తుందని, ఈసారి కంప్యూటర్ బెస్ట్ విధానాన్ని ఎత్తివేసి ఓఎంఆర్ పద్ధతిలో పరీక్షలు రాయడం వెనక ఎన్‌టీఏ సంస్థ యూజీసీ చైర్మన్, బీజేపీ ప్రభుత్వంతో ములఖత్ అయిందని తెలిపారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఎన్ టీ ఏ సంస్థను రద్దు చేయాలని , కంప్యూటర్ బెస్ట్ విధా నంలో పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకులు శ్రీను అరవింద్, పవన్, రాజ కు మార్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నేటి ఉపాధి కూలీల ధర్నాను
జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్

నవతెలంగాణ - నారాయణపేట

ఉపాధి హామీ కూలీలకు దాదాపు గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ , అప్పం పల్లి, అప్పిరెడ్డి పల్లి ఉపాధి కులీలతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని, ఉపాధి చట్టంలో పనిచేసిన 15 రోజుల్లో డబ్బులు ఇవ్వాలని ఉన్న అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఉపాధి కూలి కొలతలకు సంబంధం లేకుండా రూ.600 లు ఇచ్చి సంవత్సరంలో కుటుంబానికి 200 రోజుల పాటు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం పీడీ కార్యాలయం ఎదు ట నిర్వహించనున్న ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, కాశప్ప, దామోదర్, రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన



నవతెలంగాణ - మరికల్

నారాయణపేట జిల్లా ఎస్పీ సి యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బల రాజు, సమీనా మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షీ టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళ, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఏలాంటి ఆపద సమయంలోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు , ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ మహి ళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు బాలరాజ్, సమీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పండుగ



నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో శుక్రవారం హనుమాన్ వాడ ప్రాంతంలో ఏరువాక ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆనవాయితీగా పాడిపశువులకు, అలంకరణ చేసి , ఏరువాక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి మరికల్ గ్రామ యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏరువాక ఉత్సవాలు నిర్వహి ంచారు. శ్రీ మల్లికార్జున యూత్ సంఘం కార్యవర్గ సభ్యులు ఏరువాక తాడును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూ త్ అధ్యక్షులు కే అంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, పట్ట అధ్యక్షులు హరీష్, మం డల అధ్యక్షులు బి వీరన్న, ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి,ఎంపిటిసి సీమ గోపాల్, జె మల్లయ్య, మాజీ సర్పంచ్ కే గోవర్ధన్, రాజమూరు కొండారెడ్డి , బోయ చంద్రప్ప, ఎం వేణు, సంజన గారి మోహన్ రెడ్డి, రాజేష్, యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, రాఘవేందర్, కుసూరు రవి , గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

మ్యానువల్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు నిర్వహించాలి

- ఎస్జీటీ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ ప్రమోషన్లలో కౌన్సెలింగ్ ప్రక్రియను వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కాకుండా మ్యానువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎస్జీటీ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మ్యాకల చంద్ర శేఖర్, మీసాల మల్లికార్జున్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ..వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించటం ద్వారా ఉపాధ్యాయులు గందరగోళంలో పడటం, ఖాళీలు ఏర్పడటం మరియు వాటికి మరల మరల నిర్వహించటం జరుగుతుందని గుర్తు చేశారు. ఇలా నిర్వహించటం వలన జూనియర్ టీచర్లకు ముందు స్థానాలు రావటం, సమయం వృథా కావటం, అనవసర ప్రయాస ఏర్పడుతుందని పేర్కొన్నారు. చిన్న జిల్లాలు, తక్కువ పోస్టులు ఉన్నందున మ్యానువల్ ద్వారా నిర్వహించి ఉపాధ్యాయులకు ముఖ్యంగా ఎస్ జి టి లకు మేలు చేసే విధంగా అధికారులు ఆలోచించి నిర్ణయం చేయాలని విన్నవించారు. అదే విధంగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఆ విధంగా అధికారులను ఒప్పించాలని కోరారు. లేనిచో కళ్ల ముందు తప్పిదం చేసిన వారము అవుతామని, కావున అధికారులు వెంటనే చొరవ తీసుకోవాలని సూచించారు.

ఆలయాలను దర్శించుకున్న నూతన ఎస్పీ



నవ తెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం జోగులమ్మ గద్వాల జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ తోట శ్రీనివాసరావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యకరణ మోహన అధి కారి పురేందర్ కుమార్, ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఆయా మండలాల ఎస్ఐలు ఉన్నారు.

ఎంపీ మల్లురవికి ఘన సన్మానం



నవతెలంగాణ - ధరూర్

నగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన తర్వాత మొట్టమొదటి సారిగా గద్వాల జిల్లాకు విచ్చేసిన డాక్టర్ మల్లు రవిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గద్వాల్ జిల్లా మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవమ్మ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , రమ్య ఇండస్ట్రీస్ అధినేత శ్రీ.బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడంతో నగర్ కర్నూల్ ఎంపీ గా గెలుపొందిన తర్వాత గద్వాల్ జిల్లాకు మొట్టమొదటి సారిగా విచ్చేసిన డాక్టర్ మల్లు రవిని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , గద్వాల్ జిల్లా కౌన్సిలర్ గాంజీపేట్ శంకర్, బండ్ల వేంకటేశ్వర రెడ్డి, కరాటే సత్యం, గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వరుస చోరీలకు పోలీసుల నిర్లక్ష్యమే..

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని వేదన నగర్‌లో పట్టపగలు జరిగిన దొంగతనంపై రాత్రి బాధితులు చూసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఉదయం వరకు పోలీసులు రాకపోవడంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు నంద్యాలకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చేసరికి దొంగతనం జరిగినట్టు బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇంట్లో ఉన్న దాదాపుగా 30 తులాల బంగారం, మూడు లక్షల 50 వేలు రూపాయల నగదు అపహరించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే వారి ఇంటికి వెళ్లి దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించి ఓదార్చారు. దొంగతనం జరిగిన ఇంటిదగ్గర పోలీస్ అధికారి సీ.ఐతో ఎమ్మెల్యే మాట్లాడారు. పోలీస్‌లు ఏమి చేస్తున్నారు. గద్వాలలో రోజురోజు దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి.. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థ నిద్రపోతుందని అన్నారు. వెంటనే ఈ చోరీలపై చర్యలు తీసుకొని ప్రత్యేకమైన పోలీసులను నిర్వహించి రాత్రిపూట భద్రత పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రోజురోజు దొంగతనాలు పెరిగిపోయేతున్నాయని అన్నారు. ఇప్పటికీ దాదాపుగా రెండు మూడు నెలల నుంచి గద్వాల పట్ట ణం లో, గద్వాల నియోజకవర్గంలో దాదాపుగా 200 వ రకు బంగారం దొంగతనం జరిగిందన్నారు. గతంలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వంలో గద్వాల నియోజకవర్గంలో ఎలాంటి దొంగతనాలు లేకుండా శాంతిభద్రతలు కాపాడుతూ పోలీస్ వ్యవస్థ పనిచేసేదని, ఇప్పుడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజురోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయన్నారు. రెండు నెలల కింద ఒక ఫంక్షన్ హాల్ లో దాదాపుగా 25 తులాల బంగారం మాయ మైనదని, అదేవిధంగా ఒక వ్యాపారింట్లో నాలుగు లక్షలు అపహరించారని, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. గద్వాల పట్టణమే కాకుండా ధరూర్, గట్టు మండలాలలో దొంగతనాలు విపరీ తంగా జరుగుతు న్నాయని అన్నారు. ఇంత జరుగుతున్న ప్రజలు కష్టపడి సంపాధించుకున్న దాచుకున్న రూపాయను దొంగల పాలవుతున్నదని, ప్రజలకు రక్షించలేని రక్షణ, భద్రత కల్పించలేని పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. గద్వాల పట్టణంలో నేను సొంత ఖర్చులతో దాదాపుగా రూ.30 లక్షలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవి ఉపయోగంలో ఉన్నాయో.. లేవు పోలీసులు పట్టించుకోవడం లేదని అన్నారు. గద్వాలలో చోరీలపై జరుగుతున్నాయని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీకి, డీఎస్పీకి లెటర్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగి ందని, ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. ఇలాంటివి భవిష్యత్తులో జరిగితే రాష్ట్ర పోలీస్ అధికారి డీజీపీకి ఫిర్యాదు చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. అదేవి ధంగా ఈ విషయాన్ని త్వరలో జరగబోయే అసెంబ్లీలో మా ట్లాడదాం. భవిష్యత్తులో పరిణామాలు ఇలాంటి దొంగతనాలు మరొక్క సారి దొంగతనాలు జరిగితే ప్రజల కోసం ఎంత దూరమైనా పోరాటానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి , ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ , మురళి , నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, షుకర్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు , ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు అజయ్, రిజ్వాన్, మోబీన్, విజయ్, వీరేష్, శ్రీనివాస్, రామచంద్రుడు, ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఏరువాక పౌర్ణమి



గట్టు : భారతీయ సంస్కృతికి , జీవన విధానానికి మూలస్తంభం వ్యవసాయం. ఇందుకు తొలి పనిముట్టు నాగలి , ముఖ్యవనరు వర్షం. ఆ వర్షం కురిసే కాలం ప్రారంభమంతో రైతులు కృతజ్ఞతతో జరిపే పండుగ 'కృషి పూర్ణిమ'. దీనికే హలపూర్ణిమ, ఏరువాక పౌర్ణమి అనే పేర్లున్నాయి. 'ఏరు' అంటే నాగలి అని , ఏరువాక అంటే దుక్కి ప్రారంభం అర్థం. వ్యవసాయానికి కావలసిన వర్షాన్ని కురిపిస్తాడని భావించే ఇంద్రుణ్ని పూజిం చడం , నాగలిని పూజించి వ్యవసాయ పనులు ప్రారంభించడం జ్యేష్ఠ పూ ర్ణిమ పర్వదిన ముఖ్యాంశాలు. రైతులు ఈ పండుగ జరపడానికిగల కారణాన్ని పరిశీలిస్తే.. నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి నక్షత్రం జ్యేష్ఠ అని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. ఆ నక్షత్రంతో చంద్రుడు కూడి ఉండే రోజు జ్యేష్ఠపూర్ణిమ. చంద్రుడు ఓషధులకు అధిపతి. ఓషధులు మంచు , ఎరువు , సూక్ష్మధాతువులు పుష్కలంగా ఉంటేనే వ్యవసాయం అధిక ఫలసాయాన్నిస్తుంది. పై కారణాలన్నింటితో జ్యేష్ఠపూర్ణిమనాడు ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. వ్యవసాయానికి ఆలంబన అయిన పశుసంపద , భూమి , పనిముట్లకు ప్రాధాన్యమిచ్చి పూజించడం ఈ పూర్ణిమ ప్రత్యేకత. నాగలిని శుభ్రపరచి , పసుపు , కుంకుమలతో అలంకరించి పూజిస్తారు. దాంతో పాటు పశువులను అలంకరించి వాటితో వ్యవసాయ భూమికి పూజచేస్తారు. పశువుల కొట్టాలు , కళ్ళాలు తదితర వాటినీ శుభ్రం చేసి అలంకరిస్తారు. ఆపైన పొంగలిని కొన్ని ప్రాంతాల్లో పులగం వండి వర్షానికి అధిదేవత అయిన ఇంద్రుణ్ని పూ జించి నివేదిస్తారు. ఆ తరవాత ఆ పదార్థాలను ఆవులకు , ఎడ్లకు తినిపిస్తారు. నాగలిని పూజించి , పశువులను , బళ్లను మేళ తాళాలతో ఊరేగించి భూమిలో తొలి వ్యవసాయ పని ప్రారంభించడం ఆనవాయితీ.. కొన్నిచోట్ల తొలిదుక్కిలో రైతులు కూడా ఎడ్లతో సమానంగా కాడికి రెండోవైపు నిలిచి భూమిని దున్నుతారు. పశువుల గెత్తం ఎరువుగా మారిన పశువుల పేడ పొలాలకు తరలించే ప్రక్రియా ఈ పూర్ణిమ రోజు ప్రారంభిస్తారు. ఉత్తర భారతదేశంలో దీన్ని 'ఉద్వృషభయజ్ఞం' అని పిలుస్తారు. వృషభం అంటే ఎద్దు. ఉద్ధృతం అంటే లేపడం. అంతవరకు వేసవివల్ల కాస్త విశ్రమించిన పశువులను వ్యవ సాయం కోసం సిద్ధపరచడమని అర్థం. రుగ్వేదంలోనూ వ్యవసాయ పనుల ప్రారంభ దినాన చేసే గౌరవసూచకమైన ఉత్సవ ప్రసక్తి ఉంది. అధర్వణ వేదంలోనూ 'అనడుత్సవం' అనే పేరుతో ఒక ఉత్సవం జరపాలని ఉంది. ఇం దులో భాగంగా హలకర్మ నాగలి పూజ, మేదినీ ఉత్సవం భూమిపూజ , వృష భ సౌభాగ్యం పశువుల పూజ తదితర ప్రక్రియలు చేయాలని చెబుతున్నాయి. ఇవే కాకుండా అనేక పురాణాల్లోనూ 'కృషిపూర్ణిమ'ప్రసక్తి ఉంది.

ఎన్‌హెచ్‌టీఎస్ ఆప్‌పై..
అవగాహన పెంచుకోవాలి

- జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ గట్టు

అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ ట్రాకర్ ఎన్ హెచ్ టీ ఎస్ ఆప్‌లపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ గట్టు మండలం అంగన్వాడీ టీచర్లకు పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్వాడీ టీ చర్లు పోషణ్ ట్రాకర్, ఎన్ హెచ్ టీ ఎస్ యాప్ లపై అవగాహన కలిగి ఉండాలని, రోజు వారి కార్యక్రమాలను యాప్‌లో నమోదు చేయాలని, ఎవ రైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఇండికేటర్స్ ఖచ్చి తంగా పురోగతిని పెంచే విధంగా కృషి చేయాలని, ఇండికేటర్లపై చాట్ల ద్వా రా సెంటర్ యొక్క ప్రగతిని బట్టి టీచర్స్ కి గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం రోజు వారి నివేదికలను తప్పని సరిగా ఆప్‌లలో నమోదు చేయాలని సీడీపీఓ కమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యూ ఓ ట్రెనింగ్ శిక్షకులు రఘు, కళ్యాణ్ , సూపర్ వైజర్లతో పాటు ఏబీపీ కోఆర్డినేటర్ ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ - ఉండవల్లి

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండలంలోని పుల్లూరు మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకులంలో విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యోతిరావు పూలే గురుకులంలోని విద్యార్థులకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు , దుస్తులు అందించకపోవడంతో చదువు కొనసాగని దుస్థితి ఏర్పడిందని వాపోయారు. పేద విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించిన ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను అందించకపోవడంతో బోధన చేయలేని పరిస్థితి ఏర్పడిందని, గురుకులంలోని విద్యార్థులకు రోజు గుడ్డుతోపాటు అరటిపండు అందించాల్సి ఉండగా.. ప్రభుత్వం పాఠశాలలు పునరు ప్రారంభమై పది రోజులు అవుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం భోజనం అందించని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉపాధ్యాయుని అడిగితే టెండర్లు పూర్తి కాకపోవడంతో గుడ్లు, కూరగాయలు అందించని పరిస్థితి ఏర్పడిందని సమాచారం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గురుకులంలోని విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు.. వసతులు సౌకర్యాలు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు వెంటనే అందించాలని కోరారు.

అద్దె భవనంలో గురుకుల పాఠశాల

- ఇబ్బందుల్లో విద్యార్థులు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - ఉండవల్లి

పుల్లూరు జ్యోతిరావు పూలే బాలికల భవనము అద్దెతో నడుస్తున్నది. గురుకులం ప్రారంభోత్సవం నుంచి సొంత భవనం లేకపోవడంతో ప్రభుత్వం లక్షలు పెట్టి అద్దె చెల్లిస్తున్నా.. ఇంటి అద్దె యజమానం ఎటువంటి వాషింగ్ తాత్కాలిక మరమతులు చేయకపోవడంతో భవనం దుమ్ము ధూళితో బూజు పట్టి పోతుంది. బడులు ప్రారంభం ముందే భవనాన్ని నూతనంగా మార్చాల్సిన చర్యలు చేపట్టకపోవడంతో బండలు పగిలి విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బాలికలకు సరిపోయే భవన నిర్మాణ పనులు మరమ్మతులను పూర్తిస్థాయిలో చేసి విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

పోరాటాలకు సిద్ధం కావాలి : ఏఐటీయూసీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు వేతనాల పెంపు కోసం మిలిటెన్సీ పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. శుక్రవారం గద్వాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య భద్రత పేషంట్ కేర్ సూపర్‌వైజర్ విభాగాల కార్మికుల విస్తృత స్థాయి సమావేశానికి తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రతా పేషంట్ కేర్ సూపర్‌వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు, పీఎఫ్ , ఈఎస్ఐలు చెల్లించకుండా నిర్వహణ ఏజెన్సీలు కార్మికుల వేతనాలు పీఎఫ్, ఈఎస్ఐలో భారీ కోతలు పెడుతూ గత రెండు సంవత్స రాలుగా పెద్ద ఎత్తున అవినీతి అక్రమా లకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతూ జీవోలు విడుదల చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ లు ఖర్చు చేస్తున్న క్షేత్రస్థాయిలో పారదర్శకతో కూడుకున్న పర్యవేక్షణ లేని కారణంగా ఏజెన్సీలు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఆదేశాలను జీవోలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి ప్రభుత్వం రూ.15,600 ఖర్చు చేస్తున్నదని , ఇందులో నుంచి 12,093 బేసిక్ వేతనం, కార్మికుల వాటా 12శాతం కాంట్రాక్టర్ ఏజెన్సీ వాటా 13శాతం మొత్తం 25శాతంతో రూ. 3023 రూపాయల పీఎఫ్ 484, ఈఎస్ఐ లు ప్రతి కార్మికునికి చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్న కేవలం రూ.11000ల వేతనం , రూ. 1080లు పీఎఫ్ లు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. ఏఐటీయూసీ గ ద్వాల జిల్లా అధ్యక్షులు బీ.ఆంజనేయులు మాట్లాడుతూ ఏజెన్సీ కాంట్రాక్టర్లు అంత మాఫియాగా మారి ఒక్కో ఆసుపత్రుల్లో ఒక్కో వేతనం అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆసుపత్రి కార్మికులు తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతూ ఆర్థికంగా చితికి పోతున్నారని అన్నారు. గద్వాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిగా మారిన ఇప్పటికి వైద్య విధాన పరిషత్ పరిధిలోనే ఆస్పత్రి కొనసాగుతూ ఉండడం బాధాకరమన్నారు. ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిని 240 పడకల ఆసుపత్రిగా గుర్తించి అనుమతి ఇచ్చిన పారిశుధ్య భద్రత పేషంట్ కేర్ నిర్వహణకు మాత్రం 140 పడకలకు మాత్రమే అనుమతి ఇస్తూ గత ప్రభుత్వం టెండర్లు పిలిచారని , దీంతో కార్మికుల సంఖ్య ఆసుపత్రి పడకలకు అనుగుణంగా పెరుగకపోవడం చేత కార్మికులపై అదనపు పనిబారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధనకు కార్మికుల సంఘటితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి,గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ కార్మికులు నాగరాజ్, మతీన్, అంజి, లక్ష్మణ్, నరసింహ, ఎల్లప్ప, వెంకటేశ్వరస్వామి, లక్ష్మి సుజాత, చామంతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీగా బాధ్యతలు..
స్వీకరించిన తోట శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన ఎస్పీగా తోట శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం భాద్యతలను స్వీక రించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నూతన ఎస్పీకి జిల్లా డీఎస్పీలు సత్యనా రా యణ, నరేందర్‌రావు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.అనంతరం ఎస్పీకి ఏఆర్ పోలీస్ అధికారులు గౌరవ వందనం చేశారు. 2007 బ్యాచ్ గ్రూప్ -1 అధికారిగా నియమితులై పాడేరు, జనగామ లలో డీ.ఎస్పీ గా విధులు నిర్వహి ంచారు. నందిగామ- కృష్ణ జిల్లా, కొత్తగూడెంలలో ఓఎస్‌డీగా విధులు నిర్వహించారు. అద నపు ఎస్పీగా ప్రమోషన్ పొంది స్టేట్ ఇంటలిజెన్సీ విభాగంలో విధులు నిర్వహి స్తూనే ఎస్పీగా పదోన్నతి పొందారు. ఎస్పీగా స్టేట్ ఇంటల్లిజెన్సీ విభాగం లో , గవర్నర్ దగ్గర ఏడీసీగా విధులు నిర్వహించారు. అనంతరం 2013 సంవత్సరంలో ఐపీఎస్‌గా పదోన్నతి పొంది సీఐడీలో, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా విధులు నిర్వహించారు. బాలనగర్ లా అండ్ ఆర్డర్ డీసీపీ గా విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా జిల్లా ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలోని ఇన్స్పెక్టర్ అధికారులు, ఎస్సై లు జిల్లా ఎస్పీని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడు కలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పలు రకాల యోగాసనాలు, సూర్య నమస్కారం, మెడిటేషన్ వంటి కార్యక్రమాలను పీఈటీ శివ నాయుడు విద్యా ర్థుల చేత నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.ఎస్.వీ రవి ప్రకాశ్, ప్రధానోపా ధ్యాయు రాలు పి. నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ ఉరుకుల పరుగుల జీవితంలో తారతమ్య భేదాలు లేకుండా యావత్ ప్రపంచ ప్రజలు ఒత్తిడితో జీవిస్తు న్నారని, ఒత్తిడీ నుంచి ఉపశమనం ఇచ్చేది యోగా మాత్ర మేనని అన్నారు. మనిషికి ప్రశాంతత, ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత యోగా ద్వారానే లభిస్తాయని, నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని ప్రతి ఒక్కరు యోగ చేయటం అలవాటు చేసుకోవాలని సూచించారు.

గట్టు : భవిష్య భారత్, ఎస్బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చాగదొన గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా యోగా టీచర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా నిత్య జీవితంలో చాలా అవసరం అని, యోగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నర్సింలు డాక్టర్ ఫార్మసిస్ట్ , ల్యాబ్ టెక్నీషి యన్ , సునీల్ కుమార్ ఎం ఎం యూ ఆపరేటర్ గోవిందు , ప్రధానోపాధ్యాయులు , దాదాపు 200పైగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక ,ఆధ్యాత్మిక అభ్యాసనమని ప్రాథమిక మండల ప్రధానోపాధ్యాయురాలు పీ.రేవతి అన్నారు. ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక మండల పరిషత్ పాఠశాల హరిజన్ చెర్రీ వద్ద శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం రేవతి మాట్లాడుతూ 'యోగా' అనే పదం సంస్కృతం నుంచి ఉద్భవించిందని ,శరీరం, స్పృహ కలయికకు ప్రతీకగా చేరడం లేదా ఏకం చేయడం అని అర్థ మన్నారు. యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవతి, నందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఉండవల్లి

యోగ చేయడం వల్ల మనసు కేంద్రీకృతమే ఉంటుందని శరీరంతో పాటు జ్ఞానేంద్రియాలు అందుబాటులో ఉంటాయని మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మనపాడు మండల పరిధిలోని బోరవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు యోగా దినోత్సవం సందర్భంగా యోగ ఆ సనాలను చేశారు. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత లభిస్తుందని, మనసును అదుపులో పెట్టుకోవడానికి యోగా ప్రధానమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివశంకర్ పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగా - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా తో ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రిన్సిపాల్ రమేష్ లింగం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ యోగా వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఏకాగ్రత పెరగడానికి యోగాసనాలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ సూర్యోదయం కన్నా ముందు లేచి యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యూనిట్ -1 రామాంజనేయులు గౌడ్ విద్యార్థులకు ప్రాణాయామం తదితర ఆసనాలు వేసి విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింహులు, అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, తిమోతి శ్రీనాథ్ జయరాం ఇష్తికర్ , అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాలికల హాస్టల్ ..
అలంపూర్‌లోనే కొనసాగుతుంది

- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ పట్టణంలో ఉన్న బాలుర, బాలికల వసతి గృహాలు అలంపూర్ లోని కొనసాగించబడతాయని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హరిత టూరిజం హోటల్లో వద్ద ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల విషయంపై ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి బుర్ర వెంకటేశం తో మాట్లాడినట్లు తెలిపారు. వసతి గృహాలు ఇతర ప్రాంతానికి తరలిపోతున్నట్టు చేస్తున్న తప్పులు ప్రచారాలను ప్రజలు నమ్మరాదని, విద్యార్థిని విద్యార్థులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షుడు అడ్డాకుల రాము, ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్, సీపీఐ తాలూకా కార్యదర్శి పెద్దబాబు, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, ధర్మరాజు, పి జాన్, ప్రాగటూరు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసుల దాడులు

- రూ. 13,650/- విలువగల

ప్రభుత్వ నిషేధిత గుట్కాల పట్టివేత

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో బాలాజీ కిరాణం లో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 13,650/-రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత అంబర్, జార్థ, గుట్కా ప్యాకెట్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి బాలాజీ కిరాణం ఓనర్ రాఘవేందర్ శెట్టి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మురళి తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు ఎవరైనా అమ్మిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.